# “అక్షర”గానం..

# తెలుగు పాటకు ప్రాణం..



## 12 ఏళ్ల వయస్సులో పాటలతో అద్భుతాలు సృష్టిస్తున్న అక్షర..

**ఈ గాన కోకిల స్వగ్రామం మొగలిగిద్ద.. నివాసం హైదరాబాద్..  - ఐదు భాషల్లో పాటలు పాడగల నేర్పరి..**

**అందరి మన్ననలు అందుకున్న చిన్నారి గాయని.. - అక్షర కళకు అభినందనలు తెలిపిన శ్రీ సరస్వతి కళాపీఠం..**

**“శభాష్ అక్షర“ అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యేలు ప్రతాప్ రెడ్డి, బక్కని నర్సింలు, జర్నలిస్ట్ కేపీల మెచ్చుకోలు**

**వెన్నెలైనా చీకటైనా అంటూ 12 ఏళ్ల చిన్నారి జర్నలిస్టు కేపీతో గొంతు కలిపి పాట..**




**షాద్ నగర్,(ప్రజావినికిడి):** సుశీల ఆలపించిన మధుర గీతం కావచ్చు..ఎస్ జానకి పాడిన అద్భుత గానం కావచ్చు..చిత్ర గాన మాధుర్యం కావచ్చు..వాణి జయరాం అందమైన గీతం అయి ఉండవచ్చు..లతా మంగేష్కర్,ఆశా భోంస్లే గారి పాటలు ఏవైనా అవలీలగా పాడేస్తుంది.. భాష ఏదైనా దుమ్ము దులిపేస్తుంది.. పుష్కర కాలం వయసు కూడా లేని అమ్మాయి సినిమా పుట్టినప్పటి నుంచి నేటిదాకా అద్భుతః అనిపించుకున్న ఏ పాట అయినా అతి సునాయాసంగా పాడేస్తుంది.. పిట్ట కొంచెం కూత ఘనం అన్నట్టు శ్రోతలను ఇట్టే కట్టిపడేస్తోంది..ఆ చిన్నారి మరెవరో కాదు షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషా (కేపీ) దంపతుల జన్మదిన ఉత్సవంలో తన పాటల పూదోటలో అందరినీ విహరింపజేసిన చిన్నారి అక్షర. అతి చిన్న వయసులోనే గానానికి పదును పెట్టి 12 ఏళ్ల వయసులో అద్భుతమైన పాటలను వేదికపై పాడుతూ అలరిస్తుంది. కనువిందు చేస్తుంది..

## ఎవరీ అక్షర..?

ఈ అక్షర మరెవరో కాదు.. ఫరూక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామానికి చెందిన యాదగిరి కూతురు.అయితే వృత్తిరీత్యా ఈ కుటుంబం హైదరాబాదులో స్థిరపడింది. చిన్నప్పటి నుంచి తెలుగు పాటపై ఇష్టాన్ని పెంచుకొని పాడటం మొదలు పెట్టింది. తెలుగు , హిందీ, కన్నడ, తమిళ తదితర భాషల్లో పాటలు పాడుతుంది.. క్రమంగా వేదికనెక్కి తన సత్తా చాటుతుంది.శ్రీ సరస్వతి కళా పీఠం ఆధ్వర్యంలో షాద్ నగర్ లో జరిగిన కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు కెపితో కలిసి వెన్నెలైనా చీకటైనా పాట పాడి ఆకట్టుకుంది.అదే వేదికపై చిన్నారి పక్కన్నే ఎమ్మెల్యే శంకర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలు నిలబడి ప్రత్యక్షంగా పాటను ఆలకించి చిన్నారికి ఆశీస్సులు అందజేయడం విశేషం.పాటలను అలవుకగా చక్కగా ఆలపిస్తున్న తీరును అభినందించారు. ముఖ్యంగా హిందీలో “పంక్ హుథెతో ఊడ్ జాతీరే“ పాట ఆలపించిన తీరు శోధనను విపరీతంగా ఆకట్టుకుంది. ఆరాధన సినిమాలోని అరే ఏమైంది పాటలు మరో యువ గాయకుడు క్రాంతి తో కలిసి పాడి శభాష్ అనిపించుకుంది. ప్రస్తుతం రాజధానిలో ఎక్కడ ఏ కార్యక్రమం జరిగిన తనకు ఆహ్వానం అందగానే హాజరై తన పాటలతో ఈ చిన్నారి పరవశింప చేస్తుంది. తాజాగా కేపీ జన్మదిన ఉత్సవంలో కూడా ఆయనతో కలిసి వెన్నెలైనా.. చీకటైనా..అన్న పాటను పాడి అలరించింది. ఈ చిన్నారి ప్రతిభకు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి అబ్బురపడి చూశారు.బాలిక ప్రతిభను ప్రశంసించి ఆశీస్సులు అందించారు.ఈ చిన్నారి గానాన్ని విని ఎంతో పరవశించిపోయామని,ఇలాంటి మంచి కార్యక్రమానికి రావడం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని పలువురు అభిప్రాయపడ్డారు. చిన్నారి అక్షరకు మరింత భవిష్యత్తు ఉండాలని.. అత్యుత్తమ స్థాయికి ఈ గాన కోకిల ఎదగాలని.. సినీ గాన కోకిలగా పేరు తెచ్చుకోవాలని ఆశీస్సులు అందిస్తోంది హలో షాద్ నగర్..

